TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 94 | 24 శనివారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి 40 ఏళ్లు.. రూబీ జూబ్లీ వేడుకలకు ఉపరాష్ట్రపతి, గవర్నర్, చంద్రబాబు

- ముఖ్య అతిథులుగా భారత ఉపరాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి హాజరు

దేశ వైద్య విద్యారంగంలో ఒక చారిత్రక అధ్యాయాన్ని లిఖించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం 40 ఏళ్ల మైలురాయిని పురస్కరించుకుని రూబీ ఉత్సవాలకు భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రా

...మిగతా 2 లో...



దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి: కేటీఆర్

- దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
- కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం
- కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన గుణపాఠం చెబుతుందన్న కేటీఆర్

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

...మిగతా 2 లో...

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి...

- దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానం, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకుంటామని వెల్లడి
- హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించినట్లు ప్రకటన
- నేరాల నియంత్రణకు హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాల ఏర్పాటు
- సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని సీఎం వెల్లడి



దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

...మిగతా 2 లో...

'ఫెయిల్డ్ ప్రొడక్ట్' అంటూ రాహుల్ గాంధీపై మోదీ వ్యాఖ్య.. శశిథరూర్ కౌంటర్

- 'ఫెయిల్డ్ ప్రొడక్ట్' అంటూ రాహుల్‌పై మోదీ చేసిన వ్యాఖ్యలకు శశిథరూర్ గట్టి కౌంటర్
- రాహుల్ యువతలో కొత్త ఉత్సాహం నింపారని, బీజేపీ దీన్ని గమనించాలని సూచన
- రాహుల్‌పై బీజేపీ దృష్టి సారించడం వల్లే ఆయన్ను విలన్‌గా చూపే ప్రయత్నం చేస్తోందని ఆరోపణ
- కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదన్న ఆరోపణలను ఖండించిన శశిథరూర్


కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన 'ఫెయిల్డ్ ప్రొడక్ట్' వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ వాస్తవానికి రాహుల్ గాంధీపైనే పూర్తి దృష్టి సారించిందని, అందుకే ఆయన్ను ఒక విలన్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారని, ఈ విషయాన్ని గమనించి బీజేపీ అప్రమత్తంగా ఉండాలని శశిథరూర్ సూచించారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఒక సదస్సులో శశిథరూర్ మాట్లాడుతూ, "గత కొన్ని నెలలుగా రాహుల్ గాంధీ ముఖ్యంగా యువ ఓటర్లలో గొప్ప ఉత్సాహాన్ని నింపారు.

...మిగతా 2 లో...

రూ. 500 కోట్ల ఆరోపణలు...

బీజేపీపై రాజ్ థాకరే సంచలన వ్యాఖ్యలు

- మహారాష్ట్రలో కలకలం రేపుతున్న వైరల్ ఆడియో క్లిప్
- ఇది ప్రజాస్వామ్య హత్యేనంటూ బీజేపీపై రాజ్ థాకరే ఫైర్
- మనోజ్ జరాంగేకు రూ.500 కోట్లు ముట్టాయన్న ఆరోపణలు
- ఆడియో క్లిప్‌పై ఫోరెన్సిక్ విచారణకు ఫడ్నవీస్ ఆదేశం
- ఆడియో నకిలీదంటూ అనుమానం వ్యక్తం చేస్తున్న బీజేపీ



మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ థాకరే బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. సుమారు రూ. 500 కోట్ల చెల్లింపులకు సంబంధించినదిగా ప్రచా రంలో ఉన్న ఓ వైరల్ ఆడియో క్లిప్‌ను ప్రస్తా విస్తూ, బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోం దని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ఆరోపణలు ప్రస్తుతం మహారాష్ట్ర రాజకీ యాల్లో దుమారం రేపుతున్నాయి."ఫ్రెండ్‌షిప్ ఫైల్"గా పిలుస్తున్న 29 నిమిషాల నిడివి గల ఈ ఆడియో రికార్డింగ్‌లో బీజేపీ ఆఫీస్ బేరర్లు, ఒక సీనియర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)కు చెందిన ఒక సీనియర్ ప్రతినిధి, కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సంభాషించి నట్లు రాజ్ థాకరే తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు.

డంపింగ్ యార్డ్ కాలుష్యంపై నిరాహార దీక్ష చేస్తా

- జవహర్ నగర్ డంప్ యార్డ్‌పై ఆమరణ దీక్ష చేస్తానన్న మల్లారెడ్డి
- రోజుకు ఇద్దరు అనుమానాస్పదంగా చనిపోతున్నారని ఆవేదన



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

...మిగతా 2 లో...

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కీలక ఆదేశాలు...

- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్ల కోసం యుద్ధప్రాతిపదికన భూములు గుర్తించాలని ఆదేశం
- మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం
- ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన
- లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం
- లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులు కల్పించనున్న సర్కార్



హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరా బాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమా వేశంలో ఆయన మాట్లాడారు.

...మిగతా 2 లో...

430 పరుగుల లక్ష్య ఛేదన..

శ్రీలంక నమ్మకమే గెలిపించిందంటూ అజారుద్దీన్ ప్రశంసలు

- ఇంగ్లండ్‌పై వన్డేలో శ్రీలంక చారిత్రక విజయం
- 430 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన లంక జట్టు
- శ్రీలంక ఆటగాళ్ల విశ్వాసాన్ని ప్రశంసించిన అజారుద్దీన్
- వన్డే క్రికెట్ చరిత్రలో ఇది రెండో అతిపెద్ద ఛేదన
- పాకీ బ్రూక్ రికార్డు డబుల్ సెంచరీ వృథా



ఇంగ్లాండ్‌పై శ్రీలంక 430 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంపై తెలంగాణ మంత్రి, టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్ స్పందించారు. శ్రీలంక జట్టుపై ప్రశంసలు కురిపించారు. "భారీ లక్ష్యాన్ని ఛేదించగలమన్న నమ్మకాన్ని శ్రీలంక ఆటగాళ్లు చివరి వరకు కోల్పోలేదు. అందుకే గెలిచారు.

...మిగతా 2 లో...



మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కండి...

- తుమ్మిడిహట్టి బ్యా[illegible]రాష్ట్రతో చర్చలకు సిద్ధం కావాలని ఆదేశం
- బ్యారేజీ ఎత్తు, ముంపు ప్రభావంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచన
- శ్రీశైలం నుంచి అదనపు నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచన

నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహించనున్న చర్చలకు సర్వసన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...

కాంగ్రెస్‌లో ప్రియాంక వర్సెస్ రాహుల్..

- ఈ వివాదంతో తన కుమారుణ్ణి తెరపైకి తెచ్చేందుకు ప్రియాంక ప్రయత్నిస్తున్నారన్న భండారీ
- రైహాన్ ఎగ్జిబిషన్ వివాదంపై రాహుల్ మౌనాన్ని ప్రశ్నించిన భండారీ



కాంగ్రెస్‌లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మధ్య అంతర్గత పోరు సాగుతోందని బీజేపీ ఆరోపించింది. ప్రియాంక కుమారుడు రైహాన్ వాద్రా ఫొటో ఎగ్జిబిషన్‌లో కొన్ని చిత్రాలను తొలయంగా తెరపైకి తీసుకొచ్చేందుకు ప్రియాంక ప్రయత్నిస్తున్నారని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శించారు. రాహుల్‌పై ప్రియాంకకు రాజకీయ విశ్వాసం తగ్గిందా? అని ప్రశ్నించారు.

...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్తదీపిక

‘ఫెయిల్డ్ ప్రొడక్ట్’ అంటూ రాహుల్ గాంధీపై మోదీ వ్యాఖ్య.. శశిథరూర్ కౌంటర్

మొదటిపేజీ తరువాయి

ఈ వాస్తవాన్ని బీజేపీ గుర్తించి మేల్కొంటే మంచిది. నిజానికి, బీజేపీ రాహుల్‌పైనే అమితమైన శ్రద్ధ చూపుతోందని, అందుకే ఆయన్ను ఒక ప్రతినాయకుడిగా చూపించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందని నేను భావిస్తున్నాను” అని పేర్కొన్నారు.అంతకుముందు గురువారం ఇదే వేదికపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన ‘ఫెయిల్డ్ ప్రొడక్ట్’ని పదేపదే ప్రయోగించే క్రమంలో దేశాన్ని పణంగా పెడుతోందని విమర్శించారు. “శ్రీహరికోట నుంచి కూడా ఏడాదిలో ఇన్ని ప్రయోగాలు జరగవేమో కానీ, కాంగ్రెస్ మాత్రం తమ నేతను ‘రీ-లాంచ్’ చేసేందుకు అంతకంటే ఎక్కువసార్లు విఫలయత్నం చేస్తుంది” అంటూ పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు.ప్రధాని చేసిన ఈ ఆరోపణలను శశిథరూర్ తిప్పికొట్టారు. నెహ్రూ-గాంధీ కుటుంబం కాంగ్రెస్‌కు భారంగా మారిందన్న మోదీ వ్యాఖ్యలతో ఆయన ఏకీభవించలేదు. కాంగ్రెస్‌లో అపారమైన అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని, దానికి తానే ఒక ఉదాహరణ అని శశిథరూర్ వెల్లడించారు. “నేను కొన్ని సందర్భాల్లో పార్టీ నిర్ణయాలకు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేసినప్పటికీ ఇప్పటికీ పార్టీలోనే కొనసాగుతున్నాను. పార్టీ నాకు పార్లమెంటరీ కమిటీకి అధ్యక్షత వహించే అవకాశంతో పాటు ఎన్నికల ప్రచార బాధ్యతలను కూడా అప్పగించింది. నేను భిన్నమైన అభిప్రాయాన్ని చెప్పినంత మాత్రాన నన్ను పార్టీ వ్యతిరేకిగా చూడరు” అని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్‌ను ఇతరులను ఎదగనీయని ‘పరాన్నజీవి’గా అభివర్ణిస్తూ ప్రధాని చేసిన విమర్శలపై కూడా శశిథరూర్ స్పందించారు. కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్న విలువలు, దాని రాజకీయ విధానాలు తనకు బలమైన మద్దతునిస్తాయని ఆయన పేర్కొన్నారు. దేశ భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశాలపై బీజేపీ ప్రభుత్వాన్ని దీటుగా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు.

సమన్వయం పెంచాలి...

మొదటిపేజీ తరువాయి

దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పోలీసింగ్ విధానాల్లోనూ నిరంతర సంస్కరణలు అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. పోలీసులకు కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా మెరుగైన సమాజ నిర్మాణానికి, ప్రజల భద్రతకు చేసే పెట్టుబడిగా చూడాలని చెప్పారు. ప్రజలు సమర్థంగా పనిచేసే, నైతిక విలువలను పాటించే, పక్షపాతం లేకుండా వ్యవహరించే పోలీసు వ్యవస్థను ఆశిస్తున్నారని పేర్కొన్నారు.హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించామని సీఎం తెలిపారు. దీనివల్ల ప్రతి పోలీసు కమిషనర్ తన పరిధిపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు ప్రస్తుతం కీలక సవాళ్లుగా మారాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సిబ్బందికి శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ప్రధాని అధ్యక్షతన జరిగిన ప్రగతి సమీక్ష సమావేశంలో గుర్తించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణను నక్సలిజం రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతానికి పైగా స్కోరు ఇచ్చిందన్నారు. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి ఇప్పించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని పేర్కొన్నారు.ఆహార కల్తీని అరికట్టడం, ఔషధాల నియంత్రణ కోసం అమెరికా ఎఫ్‌డీఏ తరహాలో వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించేలా టీ-సేఫ్ విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చెరువులు, సరస్సులు, ఇతర జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించడంలో హైడ్రా కృషికి ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు కూడా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు.హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగంలో ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టే పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు తనకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, కర్ణాటక డీజీపీ ఎం.ఏ.సలీం, తమిళనాడు డీజీపీ మహేశ్ అగర్వాల్, పుదుచ్చేరి డీజీపీ షాలినీ సింగ్, లక్షద్వీప్ ఏడీజీపీ బి.శంకర్ జైస్వాల్, కేరళం ఐజీ అజితా బేగం, ఏపీ ఐజీపీ రవికృష్ణ, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తదితరులు పాల్గొన్నారు.

430 పరుగుల లక్ష్య ఛేదన..

శ్రీలంక నమ్మకమే గెలిపించిందంటూ అజారుద్దీన్ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి

ఒకప్పుడు 400 పైగా పరుగులు ఛేదించడం అసాధ్యం అనిపించేది. కానీ ఆధునిక క్రికెట్‌లో అది సాధ్యమవుతోంది. శ్రీలంక ఆటగాళ్లు అసాధారణంగా ఆడారు” అని కొనియాడారు.హ్యారీ బ్రూక్ డబుల్ సెంచరీని కూడా అభినందించిన అజరుద్దీన్, ఇలాంటి హోరాహోరీ మ్యాచ్‌లు వన్డే ఫార్మాట్‌కు మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు. అయితే, ఆటగాళ్ల నైపుణ్యాలను సంపూర్ణంగా పరీక్షించే టెస్ట్ క్రికెట్టే అసలైన క్రికెట్ అని తన అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు. ఇది గొప్ప మ్యాచ్, అభిమానులను బాగా అలరించిందని అన్నారు. ఇది క్రికెట్‌కు మంచిదే అన్నారు.వన్డే క్రికెట్‌లో ఓ అద్భుతం ఆవిష్కృతమైన విషయం తెలిసిందే. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక జట్టు 430 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి సంచలన విజయం సాధించింది. పాకిస్థాన్‌లోని రావల్పిండి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్ వరకు పోరాడిన శ్రీలంక, ఒక బంతి మిగిలి ఉండగానే గెలుపును అందుకుంది. వన్డే క్రికెట్ చరిత్రలోనే ఇది రెండో అతిపెద్ద విజయవంతమైన ఛేదనగా రికార్డు సృష్టించింది. 2006లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా 438 పరుగులు ఛేదించిన తర్వాత ఇదే అత్యధికం.ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్, హ్యారీ బ్రూక్ (202) రికార్డు డబుల్ సెంచరీతో విరుచుకుపడటంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 429 పరుగుల భారీ స్కోరు చేసింది. కేవలం 114 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసిన బ్రూక్, వన్డేల్లో ఇంగ్లండ్ తరఫున ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా, అలాగే ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ వీరుడిగా చరిత్రకెక్కాడు. అతనికి జో రూట్ (69), విల్ జాక్స్ (66లి) చక్కటి సహకారం అందించారు.అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక, 24 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో పవన్ రత్నాయకే (130) సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. అవిష్క ఫెర్నాండో (97), దసున్ శనక (97) తృటిలో సెంచరీలు చేజార్చుకున్నా, అద్భుతమైన ఇన్నింగ్స్‌లతో గెలుపు ఆశలు రేపారు. చివర్లో జనిత్ లియనాగే (61 నాటౌట్) అజేయంగా నిలిచి జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు.

ఇందిరమ్మ టవర్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కీలక ఆదేశాలు...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి ‘క్యూర్’ ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.నగరంలోని పేదలకు వారి నివాస ప్రాంతాలకు, ఉపాధి మార్గాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించాలనేదే ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. పేదలను నగర శివార్లకు తరలించకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందే వారికి ఫ్లాట్‌పై పూర్తి యాజమాన్య హక్కులతో పాటు, అవిభాజ్య భూమి వాటాను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా అందజేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి గుర్తుచేశారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించిన తర్వాత బహిరంగ డ్రాల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో భాగంగా, పట్టణ ప్రాంత గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. భూముల గుర్తింపుతో పాటు ఇతర అనుబంధ ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రాజెక్టుల నిర్మాణ వేగాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

రూ. 500 కోట్ల ఆరోపణలు...

బీజేపీపై రాజ్ థాకరే సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

రాజకీయ వ్యూహాలు, మీడియాను ప్రభావితం చేయడం, మతపరమైన ధ్రువీకరణ ద్వారా కీలక అంశాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడం వంటి విషయాలు ఈ సంభాషణలో ఉన్నాయని ఆయన ఆరోపించారు. “ఈ సంభాషణను పూర్తిగా వింటే, ఇది ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి, అత్యాచారం చేయడమేనని స్పష్టంగా అర్థమవుతుంది” అని రాజ్ థాకరే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరాఠా రిజర్వేషన్ల పోరాట యోధుడు మనోజ్ జరాంగే గురువారం ఈ ఆడియో రికార్డింగ్‌లోని కొంత భాగాన్ని విడుదల చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే ద్వారా జరాంగేకు రూ. 500 కోట్లు అందాయని ఓ మహిళ ఆరోపించినట్లుగా ఈ క్లిప్‌లో ఉంది. మరాఠ్వాడా ప్రాంతంలో జరాంగే ప్రభావం, ఆయన చేపడుతున్న ఆందోళనలకు సంబంధించిన వ్యూహాలపై కూడా ఇందులో చర్చ జరిగినట్లు తెలుస్తోంది.ఆడియో విడుదలకు సంబంధించి మనోజ్ జరాంగే వివరణ ఇచ్చారు. తనకు ఎటువంటి డబ్బు అందలేదని, తన ఉద్యమాన్ని అణిచివేసేందుకు జరుగుతున్న కుట్రలను బయటపెట్టేందుకే ఈ ఆడియోను విడుదల చేశానని తెలిపారు.కాగా, ఈ ఆరోపణలపై స్పందించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, సదరు ఆడియో క్లిప్‌లపై ఫోరెన్సిక్ విచారణకు ఆదేశించారు. అయితే, ఈ విచారణను కేవలం ఆడియో ప్రామాణికతను నిర్ధారించడానికే పరిమితం చేయకూడదని, అందులో చర్చించినట్లుగా చెబుతున్న కార్యకలాపాలపై కూడా సమగ్ర దర్యాప్తు జరపాలని రాజ్ థాకరే డిమాండ్ చేశారు. మరోవైపు, బీజేపీ నేతలు ఈ క్లిప్ వాస్తవికతను ప్రశ్నిస్తున్నారు. ఇది ‘ఏఐ’ సాయంతో సృష్టించిన నకిలీ క్లిప్ కావచ్చని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి 40 ఏళ్లు

... రూబీ జూబ్లీ వేడుకలకు ఉపరాష్ట్రపతి, గవర్నర్, చంద్రబాబు

దేశంలోనే తొలి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ వర్సిటీ

40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రూబీ జూబ్లీ వేడుకల నిర్వహణ

అక్టోబర్ 26న విజయవాడలో జరగనున్న ఉత్సవాలు

ముఖ్య అతిథులుగా భారత ఉపరాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి హాజరు

దేశ వైద్య విద్యారంగంలో ఒక చారిత్రక అధ్యాయాన్ని లిఖించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 40 ఏళ్ల మైలురాయిని పురస్కరించుకుని రూబీ జూబ్లీ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ఈ వివరాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ శుక్రవారం విజయవాడలో మీడియాకు వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా 1986 నవంబర్ 1న ఏర్పాటైన ఈ సంస్థ, 2026 నవంబర్ 1 నాటికి 40 వసంతాలు పూర్తి చేసుకోనుందని ఆయన తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, అక్టోబర్ 26వ తేదీ సోమవారం విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో రూబీ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు.గత నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మంది వైద్యులను, ఆరోగ్య నిపుణులను దేశానికి అందించిన ఘనత ఈ విశ్వవిద్యాలయానికి దక్కుతుందని వీసీ చంద్రశేఖర్ కొనియాడారు. ఈ చారిత్రక వేడుకలకు దేశంలోని ప్రముఖ వైద్యులు, పూర్వ విద్యార్థులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కండి...

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో ప్రధానంగా తుమ్మిడిహట్టి, దిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలపై చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ఎల్లంపల్లి వరకు నీటిని తరలించే అవకాశం ఉంటుందని, అయితే దీనివల్ల సుమారు 2,300 ఎకరాల మేర ముంపునకు గురవుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అదే 150 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ముంపు వెయ్యి ఎకరాల లోపే మాత్రమే ఉంటుందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, మహారాష్ట్రలో ముంపు ప్రభావాన్ని అంచనా వేస్తూనే, తెలంగాణకు గరిష్ఠంగా నీటి లభ్యత ఉండేలా బ్యారేజీ డిజైన్‌ను రూపొందించాలని సూచించారు.అక్టోబర్ 23 తర్వాత చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంకేతాలిచ్చారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల మధ్య జరిగిన సమావేశ వివరాలతో పాటు, సీడబ్ల్యూసీ కోరే ఎలాంటి సమాచారానికైనా సిద్ధంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.దిండి ప్రాజెక్టుకు సంబంధించి ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీశైలం నుంచి అదనంగా 0.6 టీఎంసీల నీటిని తీసుకునేందుకు, శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్‌కు నీటిని మళ్లించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, డి. శ్రీధర్ బాబు, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ప్రియాంక వర్సెస్ రాహుల్...

మొదటిపేజీ తరువాయి

వ్యక్తిగత పర్యటన కోసం గత ఆదివారం వియత్నాం వెళ్లిన రాహుల్ గాంధీ.. రైహాన్ ఎగ్జిబిషన్ వివాదంపై ఇప్పటివరకు బహిరంగంగా స్పందించలేదు. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌లో ప్రియాంక వర్సెస్ రాహుల్ పరిస్థితి నెలకొందని భండారీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే, కొన్ని రోజుల క్రితమే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో రాహుల్, ప్రియాంక కలిసి పాల్గొన్న విషయం తెలిసిందే.ఢిల్లీలో ఇటీవల జరిగిన విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఫొటోలను తన ఎగ్జిబిషన్ నుంచి తొలగించారని కళాకారుడు, ఫొటోగ్రాఫర్ రైహాన్ వాద్రా బుధవారం వెల్లడించారు. ‘నో ఐడియా ఈజ్ ఫైనల్’ పేరుతో బికనీర్ హౌస్‌లో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్ ప్రారంభానికి కొన్ని గంటల ముందు 105 ఫొటోల్లో 74 చిత్రాలను తొలగించాలని లేదా వాటి స్థానంలో వేరేవి పెట్టాలని నిర్వాహకులు కోరినట్లు రైహాన్ తెలిపారు. ప్రదర్శన ప్రారంభమయ్యే సమయానికి 35 ఫ్రేములు మాత్రమే మిగిలాయని చెప్పారు. ఈ చిత్రాల సేకరణ కోసం మూడేళ్లు కష్టపడ్డానని పేర్కొన్నారు.అక్టోబరు 15నే ఎగ్జిబిషన్ లేఅవుట్‌ను బికనీర్ హౌస్ యాజమాన్యానికి పంపించానని, దానికి సంబంధించిన అంగీకార సమాచారం కూడా అందిందని రైహాన్ వెల్లడించారు. చిత్రాల ఏర్పాట్లు ప్రారంభించిన తర్వాతే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని ఆయన తండ్రి రాబర్ట్ వాద్రా తెలిపారు. మరోవైపు, తమ ప్రాంగణ విధానాలకు అనుగుణంగా లేవని గుర్తించిన ఫొటోలను తొలగించాలని కోరినట్లు బికనీర్ హౌస్ ప్రకటించింది.ఈ వివాదంపై స్పందించిన ప్రియాంక గాంధీ.. యువత గొంతును అణచివేసే ప్రయత్నంగా అభివర్ణించారు. రైహాన్ పంపిన ఇమెయిల్, ఎగ్జిబిషన్ ప్రతిపాదనకు సంబంధించిన స్క్రీన్‌షాట్లను బీజేపీ పంచుకుంది. జూన్ 10న పంపిన ప్రతిపాదనలో ప్రకృతి, వన్యప్రాణులు, అబ్‌స్ట్రాక్ట్ ఆర్ట్, పోర్ట్రెయిట్లు, శిల్పాల వంటి అంశాలే ఉన్నాయని భండారీ పేర్కొన్నారు. అందులో రాజకీయ అంశాల ప్రస్తావన లేదని అన్నారు. జూన్ 30న బికనీర్ హౌస్ ఈ ప్రతిపాదనను అంగీకరించిందని బీజేపీ తెలిపింది.అక్టోబరు 21న బికనీర్ హౌస్ యాజమాన్యం రైహాన్‌కు నోటీసు పంపి 74 ఫొటోలను తొలగించాలని కోరినట్లు భండారీ పేర్కొన్నారు. తొలుత రాజకీయ అంశాలు లేని ప్రదర్శనకు అంగీకారం పొందిన తర్వాత, కుటుంబం ఒత్తిడితో రాజకీయ ఫొటోలను చేర్చి ఉంటారని ఆరోపించారు. ఈ ఇమెయిళ్లు, ప్రతిపాదనలు ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ చేస్తున్న వాదనల్లోని అసత్యాలను బయటపెడుతున్నాయని బీజేపీ విమర్శించింది.

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తీవ్రమైన విద్యుత్ కోతల వల్ల రైతులు అల్లాడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు పది నెలల ముందే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హడావిడి మరికొద్దిరోజులు మాత్రమే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు.జాతీయ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలే దేశంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ఫలితం ఉండదని, అటు ప్రధాని మోదీ పాలనలోనూ దేశానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలెవరూ పార్లమెంటులో గళం విప్పడం లేదని ఆయన దుయ్యబట్టారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే నేడు యువత రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, కేవలం ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు.

డంపింగ్ యార్డ్ కాలుష్యంపై నిరాహార దీక్ష చేస్తా

మొదటిపేజీ తరువాయి

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా త్వరలోనే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఆయన ప్రకటించారు. జవహర్ నగర్‌పై ఓ అమెరికన్ యూనివర్సిటీ విడుదల చేసిన సర్వే ఫలితాలు తనను తీవ్రంగా కలచివేశాయని అన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. “జవహర్ నగర్ నా నియోజకవర్గంలో ఉంది. అది నా గుండెకాయ. ప్రపంచంలోనే అత్యధికంగా మీథేన్ విషవాయువులు విడుదలవుతున్న ప్రాంతాల్లో జవహర్ నగర్ 4వ స్థానంలో ఉందని సర్వే చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో రోజుకు కనీసం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మరణిస్తున్నారు. వారి మృతికి కారణాలు తెలియడం లేదు” అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించాలని మల్లారెడ్డి కోరారు. డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. 2006లో డంపింగ్ యార్డ్ నిర్వహణకు రాంకీ సంస్థతో ఒప్పందం జరిగిందని, కానీ ఆ సంస్థ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతం విషవలయంగా మారిందని ఆయన ధ్వజమెత్తారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి..!

ప్రమాద ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలి

రహదారి భద్రతపై కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక దృష్టి

జీరో ఫటాలిటీ డిస్ట్రిక్ట్ - కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ సంయుక్త పరిశీలన









సంగారెడ్డి, అక్టోబర్ 23, వార్త బిపీక న్యూస్ :

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ప్రమాద మరణాలను తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రమాద రహిత (జీరో ఫటాలిటీ డిస్ట్రిక్ట్ - జడ్ ఎఫ్ డి) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జాతీయ రహదారి 65పై పటాన్‌చెరు నుంచి దిగ్వాల్ కూడలి వరకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్ పాండు, జాతీయ రహదారులు, రహదారులు, భవనాలు, పోలీసు, రవాణా శాఖల అధికారులతో కలిసి పటాన్‌చెరు నుంచి జహీరాబాద్ మార్గంలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రమాద స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరిచి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఎత్తైన విద్యుద్దీపాలు, హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పటాన్‌చెరు బస్టాప్ ప్రాంతంలో పాదచారుల వంతెన ఏర్పాటు చేయాలని, కంది చౌరస్తా వద్ద రహదారి అంచులను సూచించే గుర్తులు ఏర్పాటు చేసి, రహదారి స్పష్టంగా కనిపించేలా విద్యుద్దీపాల సదుపాయం కల్పించాలని సూచించారు. పోతిరెడ్డి పల్లి చౌరస్తా వద్ద రాకపోకల రద్దీని తగ్గించడంతో పాటు, బస్సుల నుంచి దిగే ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రహదారిపై వాహనాల వేగాన్ని తగ్గించే రంబుల్ స్ట్రిప్స్ ,స్పీడ్ బ్రేక్స్ ,వాహనాల వేగాన్ని గుర్తించే పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదకర మలుపులు, ఇరుకైన రహదారుల వద్ద ముందస్తు హెచ్చరికలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి పై వాహనాల అధిక వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద రహిత జిల్లా లక్ష్యంగా సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, సూచించారు. రాకపోకల నియంత్రణ, వాహనదారుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తించిన లోపాలను త్వరితగతిన పరిష్కరించి, చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని బాధ్యతాయుత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితా దేవి, రహదారులు, భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు రవీందర్, డి టి ఓ వాసు, ఏ ఎమ్ వి ఐ గౌతమ్, సంగారెడ్డి, పటాన్‌చెరు ఉప పోలీసు అధికారుల బృందాల అధికారులు, జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలి

ఎల్ నీ నో పై అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

వార్త బిపీక న్యూస్ ,

జిల్లా రైతాంగం ఆరుతడి పంటల సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.శుక్రవారం నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట గ్రామంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంట పొలాలు ఎండి పోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ నీ నో పై అప్రమత్తంగా ఉండాలని,జిల్లా రైతాంగం వచ్చే రబి సీజన్ కోసం ఆరుతడి పంటల వైపు దృష్టిసారించి, నీటి అవసరం ఎక్కువగా ఉన్న వరికి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఎల్ నీ నో ప్రభావం వల్ల ఎండుతున్న పంటలను కాపాడుకోవాలన్నారు . ప్రత్యామ్నాయ పంటలైన కుసుమ, ఆయిల్ ఫామ్ మొదలగు పంటలకు ప్రభుత్వం సబ్సిడీతోపాటు, అనేక పథకాల ద్వారా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ వేయడం ద్వారా అంతర పంటల తో అధిక ఆదాయం లభిస్తుందన్నారు. ఎల్ నీ నో ప్రభావం పై అప్రమత్తత కోసం రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్,వ్యవసాయ , ఉద్యానవన శాఖ అధికారులు ప్యాట చిన్న చింతకుంట సర్పంచ్ సరిత మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భద్రతా ఆవిష్కరణల్లో ఎన్టీపీసీ తెలంగాణ అగ్రగామి!

అంతర్జాతీయ వేదికపై సత్తాచాటిన రామగుండం విద్యుత్ ప్రాజెక్టు

సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు--2026'తో అరుదైన గుర్తింపు

వార్త బిపీక న్యూస్

పారిశ్రామిక భద్రతకు వినూత్న ఆవిష్కరణలను జోడిస్తూ, సురక్షిత విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు సాగుతున్న ఎన్టీపీసీ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని అధిగమించింది. భద్రతా నిర్వహణలో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులు, ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలకు గుర్తింపుగా 'సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు--2026 ను అందుకుంది. అంతర్జాతీయ స్థాయి వేదికపై ఈ పురస్కారం లభించడం ప్రాజెక్టు భద్రతా ప్రమాణాలకు లభించిన విశేష గుర్తింపుగా నిలిచింది.

అంతర్జాతీయ సదస్సులో పురస్కార ప్రదానం

న్యూఢిల్లీలోని లోధి రోడ్డులో ఉన్న ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో అక్టోబర్ 23న నిర్వహించిన 23వ అంతర్జాతీయ భద్రతా సదస్సు--2026లో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఐఈఐ--ఎస్‌యూఎముందుగానే గుర్తించడం, వాటిని నివారించే చర్యలు చేపట్టడం, ఆధునిక భద్రతా విధాన పాటు, విధి నిర్వహణలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించేలా అవగాహన కల్పిస్తోంది. ఈ సమష్టి ప్రయత్నాలకు అవార్డు రూపంలో గుర్తింపు లభించిం ఉద్యోగి బాధ్యతగా మారాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. అధికారులు, ఉద్యోగులు, సాంకేతిక నిపుణులు, కార్మికుల భాగస్వామ్యంతో భద్రతా ప్రమాణాలను నిరంతరం మెరుగుపరచేందుకు చర్యలు చేపడుతోంది. ప్రమాదరహిత పని వాతావరణం కోసం చేస్తున్న ఈ ప్రయత్నాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ప్రాజెక్టు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపనుంది.

సురక్షిత విద్యుత్ ఉత్పత్తికి మరింత ప్రోత్సాహం

'భద్రతే ప్రథమం.. ఎల్లప్పుడూ, ప్రతిచోటా' అనే నినాదానికి అనుగుణంగా ఎన్టీపీసీ తెలంగాణ భద్రతా విధానాలను మరింత పటిష్ఠం చేసే దిశగా కృషి చేస్తోంది. సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు--2026 సాధనతో సంస్థ ప్రతిష్ఠ మరింత పెరగడమే కాకుండా, పారిశ్రామిక భద్రతలో కొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు ప్రోత్సాహం లభించింది. సురక్షితమైన విద్యుత్ ఉత్పత్తి, ప్రమాదాల నియంత్రణ, ఉద్యోగుల సంక్షేమం అనే లక్ష్యాలతో ఎన్టీపీసీ తెలంగాణ సాగిస్తున్న ప్రయాణంలో ఈ పురస్కారం మరో కీలక విజయంగా నిలిచింది.



శ్రీ.కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానం

నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం

ఎంపీ.సురేష్ షెట్కార్, మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్

ఝరాసంగం, అక్టోబర్ 23, వార్త బిపీక న్యూస్ :

ఝరసంగం శ్రీ.కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ మంత్రి, ఇంచార్జీ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఆలయ కమిటీ నూతన చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ.కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, హుగ్గేల్లి రాములు, భాస్కర్ రెడ్డి, సువర్ణ-మల్లన్న పాటిల్, పవన్ రాథోడ్, మాజీ మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, బడంపేట్ రాచన్న స్వామి ఆలయ కమిటీ చైర్మన్ జగదీష్ స్వామి, కాంగ్రెస్ నాయకులు ముల్తానీ, ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి హరీష్ రావుకు దసరా శుభాకాంక్షలు

జహీరాబాద్, అక్టోబర్ 23, వార్త బిపీక న్యూస్ :

దసరా పండుగను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, శాసనసభ్యులు హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మాజీ ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్ లు, నాయకులు, కోహీర్ పట్టణ కౌన్సిలర్ లు, నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





బీజేపీ మండల అధ్యక్షుడు జగన్‌కు ఘన సన్మానం

మొగుడంపల్లి, అక్టోబర్ 23, వార్త బిపీక న్యూస్ :

బీజేపీ మొగుడంపల్లి మండల అధ్యక్షుడిగా నియమితులైన నెలవలం జగన్‌కు పార్టీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ జడ్పీటీసీ విజయ్ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని విజయ్ మోహన్ రెడ్డి సూచించారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథ్ హిందూస్, మధు చౌహన్, గిరిజన మాజీ సర్పంచ్ లు రూప్ సింగ్, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



TGTEL/26/A5513
వార్త దీపిక

మాజీ మంత్రి హరీష్ రావుకు దసరా శుభాకాంక్షలు

ముని పల్లి, అక్టోబర్ 23, వార్త దిపిక న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావుకు బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు హైదరాబాద్ వారి నివాసంలో మండల నాయకులతో కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు మల్లేశం, హైద్లాపురం రమేష్, నాయకులు తుడుం దుర్గయ్య, నవీన్, సురేష్, హుస్సేన్, టేకూరి వీరన్న, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి, అక్టోబర్ 23, వార్త దిపిక న్యూస్ :

దసరా పండుగను పురస్కరించుకుని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ లు కలిసి విజయ దశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు మల్లేశం ఐదిలాపురం రమేష్, నాయకులు తుడుం దుర్గయ్య, మునిపల్లి నవీన్, సురేష్, హుస్సేన్, టేకూరి వీరన్న, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతినగర్ సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించిన కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

కరీంనగర్ అక్టోబర్ 23 ప్రజాక్రాంతి

నగర పాలక సంస్థ పరిధిలోని 50వ డివిజన్ జ్యోతి నగర్ ప్రాంతంలో ముమ్మరంగా సాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులతో కాంట్రాక్టర్లతో మాట్లాడారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం పనులు జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్థానికులకు ఎలాంటి రాకపోకల ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి నేత్రదానం.. ఇద్దరు అంధులకు చూపు

కమాన్ పూర్ ప్రజా క్రాంతి అక్టోబర్ 23.



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేటకు చెందిన ముత్తె అరవింద్ కల్యాణ్ (32) ఈ నెల 22న హన్మకొండలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులు గొప్ప మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సమీప బంధువు లగిశెట్టి రాజకిశోర్ నేత్రదానంపై ంద్రమౌళి, సోదరుడు ముత్తె సువఇద్దరికి చూపునిచ్చే గొప్ప నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులను అభినందించారు.ళి, జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, కె. సమ్మయ్య నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. నేత్రదానం ద్వారా మరణించిన వ్యక్తి మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని, ప్రజల్లో నేత్రదానంపై మరింత అవగాహన పెంపొందించాలని వారు పేర్కొన్నారు.

రాష్ట్రంలో కృత్రిమ కరువు రేవంత్ సర్కార్ పుణ్యమే

- బీఆర్ఎస్ నేతలు బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్కుమార్

వార్త దిపిక న్యూస్ :

రాష్ట్రంలో కృత్రిమ కరువు రేవంత్ సర్కార్ పుణ్యమే బీఆర్ఎస్ నేతలు బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్కుమా ర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ, రైతాంగానికి తక్షణమే సాగునీటి విడుదల డిమాండ్తో ఈ నెల 28 నుంచి మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు సుమారు 400 కిలోమీటర్ల మేర మహా సైకిల్ యాత్రను చేపడుతు న్నట్లు బీఆర్ఎస్ గోదావరి ఖని పట్టణ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ బొడ్డు రవీందర్, బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజ్కుమార్ సంయుక్తంగా ప్రకటించారు. శుక్రవారం పెద్దపల్లి కమాన్ రోడ్డులోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొడ్డు రవీందర్ మాట్లాడు తూ కేసీఆర్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి దశాబ్దాల తెలంగాణ నీటి గోసను తీర్చారని గుర్తుచేశారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం కేసీఆర్పై ఉన్న రాజకీయ అక్కసుతోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చి, రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించిందని మండిపడ్డా రు. మేడిగడ్డ వద్ద 80 పిల్లర్లలో ఒకటి రెండు పిల్లర్లకు సమస్య వస్తే, చిన్నపాటి మరమ్మతులు చేసి నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం కావాలనే పట్టించుకోవడం లేదని ఆరోపించారు.నిత్యం 20 వేల క్యూసెక్కుల కు పైగా గోదావరి జలాలు వృథాగా సముద్రం పాలవుతున్నా, 90-93 మీటర్ల లెవెల్ ఉన్నప్పుడు పంపులు ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రాజెక్టు లోని వందల కిలోమీటర్ల టన్నెల్స్, పంప్హౌస్లు, రిజర్వాయర్లు అన్నీ సక్రమంగా ఉన్నా,మొత్తం ప్రాజెక్టే పనికిరాదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరిం చారు.10 నియోజకవర్గాల మీదుగా సాగనున్న సైకిల్ యాత్ర -బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్కుమార్ గతంలో గోదావరి కన్నీటి గోస పేరుతో 180 కిలోమీటర్ల పాదయాత్ర చేసినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం రాలేదని బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజ్కుమార్ అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు రెండో పంట వేసుకోవద్దని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని.రైతుల



కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ 400 కి.మీ.సైకిల్ యాత్రను చేపడుతున్నామని వివరించారు.ఈ యాత్ర అక్టోబర్ 28న మేడిగడ్డ వద్ద ప్రారంభమై దాదాపు 10 అసెంబ్లీ నియోజకవర్గాల గుండా సాగి కొండపోచమ్మ సాగర్ వద్ద ముగుస్తుందని తెలిపారు.కాళేశ్వరం పునరుజ్జీవం కోసం తాము చేపట్టే ఈ పోరాటానికి తెలంగాణవాదులు, ఉద్యమకారులు,యువత,రైతులు, పాత్రికేయ మిత్రులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కాశిపాక వాసు,పల్లె మధు,లక్ష్మణ్ గౌడ్,ముత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావంపై ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూరిగా విఫలం.

పాలాలు ఎండిపోయిన రైతులను అదుకోవాలి. మిగిలిన పంటలను కాపాడాలి.

ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టాలి..

వార్త దిపిక న్యూస్ :

రానున్న ఎల్నినో ప్రభావాన్ని అంచనా వేయడంలో ప్రజలకు మరియు రైతులకు ముందస్తు జాగ్రత్తలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు.గత ఆరు నెలలుగా శాస్త్రవేత్తలు వాతావరణ పరిస్థితులపై హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో స్పందించలేదని, ఇప్పుడు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచించడం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ఉందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో నీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని గతంలో నిపుణులు హెచ్చరిక చేసినప్పటికీ నీటిని వృథా చేయవద్దని ఇప్పుడు ప్రజలకు సూచిస్తుంది. కానీ ప్రభుత్వం గోదావరి జలాలు సముద్రంలో కలవకుండా అవసరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు.ప్రతిరోజు రెండు టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉన్న అలాంటి చర్యలు చెయ్యకుండా సముద్రం పాలు చేస్తుంది ఈ ప్రభుత్వం. గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుని ఉంటే రైతులకు ఎంతో ప్రయోజనం కలిగేదని అన్నారు. అందుబాటులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు నింపి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని వారు అన్నారు.తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ హైదరాబాద్ నుంచి వచ్చి కరీంనగర్ సమీపంలోని మొగ్దంపూర్ గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగిందని. కవితమ్మ క్షేత్రస్థాయికి వెళ్లే వరకు కూడ సంబంధిత శాఖ అధికారి ఎవరు కూడ పంట పొలాల పరిస్థితిని గుర్తించక పోవడం అంటే ప్రభుత్వం తీరు ఏ విధంగా ఉందో తెలుస్తుంది. రైతులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు అందించి రైతులకు సకాలంలో సహాయం అందించే దిశగా చర్యలు తీసుకోలేదని వారు అన్నారు.కవితమ్మ పర్యటన అనంతరం అధికారులు ఎండిపోయిన పంట పొలాలకు వెళ్లి పరిస్థితిని అంచనా వేయడం ప్రారంభించారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిపోతున్న పంటలను, రైతుల కష్టాలను పరిశీలించాలి తెలంగాణ రక్షణ సేన కోరుతుంది. ఇప్పటికైనా పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని. ఎల్నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే వారిని అనుసరిస్తూ మండల, గ్రామస్థాయి అధికారులు కూడా అప్రమత్తమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చెయ్యాలని వారు కోరారు.కరీంనగర్ జిల్లాలో విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రులలో తగిన సౌకర్యాలు లేకపోవడంతో వలన చాలామంది రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది



మందులు అందుబాటులో ఉండాలి. పారిశుద్ధ్యం నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ఎక్స్రే వంటి వైద్య పరీక్షలకు అవసరమైన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు. ప్రభుత్వ ఆసుపత్రులలో శస్త్రచికిత్సలు జరగడం లేవు. గత్యంతరం లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు పోతున్నారు.కరీంనగర్ నగరంలో డంపింగ్ యార్డు సమస్య కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పడుతున్నారు. డంపింగ్ యార్డు నిర్వహణ, పారిశుద్ధ్యం, ప్రజారోగ్యంపై అధికారులు ప్రత్యేకమైన దృష్టి సారించాలి.నగరపాలక సంస్థలో డీజిల్ వినియోగానికి సంబంధించి వచ్చిన ఆరోపణలపై పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.గుండ్లపల్లి నుంచి పోత్తూరు వరకు రహదారి నిర్మాణం చేపట్టాలన్న ప్రజల డిమాండ్ను పరిశీలించాలి. మానకొండూరు నుంచి జమ్మికుంట వరకు రహదారిలో కల్వర్టుల మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.నాణ్యమైన వైద్యం, మెరుగైన విద్య, రైతులకు సాగునీరు వంటి ప్రాథమిక అవసరాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.అధికారులు ఎప్పటికప్పుడు ఎల్నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చెబుతున్నట్లు తాగునీటి కొరత రాకుండా సమగ్ర నీటి నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలి. ఎండిపోతున్న పంట పొలాలను తక్షణమే పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలి. నష్టపోయిన అర్హులైన రైతులకు పరిహారం అందించాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ అంకం శివరాణి, జిల్లా మహిళ విభాగం అధ్యక్షా కార్యదర్శులు పిన్నింటి సంగీత రెడ్డి, పూదరి రాజేశ్వరి గౌడ్, నగర అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్, కరీంనగర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు బశేట్టి కృష్ణవేణి, జిల్లా పార్టీ నాయకులు మ్యాకల తిరుపతి, చంటి శ్రీనివాస్, బసవేణి రాజేందర్, గర్షకుర్తి విద్యాసాగర్, పుల్ల మల్లేషం, అభినవ్ రెడ్డి, లక్కరసు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

జనాభా లెక్కల సేకరణ సమగ్రంగా, సక్రమంగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

వార్త దిపిక న్యూస్ :

జిల్లాలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను సమగ్రంగా, పకడ్బందీగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు.శుక్రవా రం కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన జనాభా లెక్కల సేకరణ (సెన్సెస్) ఫేజ్-2 శిక్షణ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా అధికారులకు, మాస్టర్ ట్రైనర్లకు, సూపర్ వైజర్లకు, ఎన్యుమరేటర్లకు జనాభా లెక్కల సేకరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన హౌస్ లిస్టింగ్, ఫేజ్-1 ప్రక్రియ విజయవంతంగా చేశారని అదే స్ఫూర్తితో సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. రాబోయే ఫేజ్-2 జనాభా లెక్కల సేకరణ దేశానికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. జనగణన ద్వారా సేకరించే వివరాలు భవిష్యత్తు ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని, ఈ ప్రక్రి యను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈసారి జనాభా లెక్కల సేకరణలో డిజిటల్ విధానానికి ప్రాధాన్యత ఉంటుందని, మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సదుపాయంతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు సంబంధించిన అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఎన్యుమరేట ర్లు, సూపర్ వైజర్లు, పాపులేషన్ ఎన్యుమరేటర్లు మాన్యువల్ను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కలెక్టర్



స్పష్టంచేశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సందేహాలను పరిష్కరించాలని ఏదేని పరిష్కారానికి అవకాశం లభించని పక్షంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటి వివరాలను నిబంధనల ప్రకారం ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.జనగణన చట్టం-1948 ప్రకారం సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన వివరాలను అనధికార వ్యక్తులతో పంచుకోకూడదని, సమాచార గోప్యతకు సంబంధించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. జిల్లాలో జనాభా లెక్కల సేకరణ విజయవం తంగా పూర్తయ్యేలా సంబంధిత అధికా రులు సమన్వయంతో పనిచేయాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సెన్సస్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, సీపీఓ కిష్టయ్య, ఆర్డిఓ హరికృష్ణ, మాస్టర్ ట్రైనర్లు, వివిధ శాఖల అధికారులు, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984